## బిసి రిజర్వేషన్లపై డిల్లీలో ధర్నా..తరలిన నేతలు



**ఘట్‌కేసర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంటులో చట్టబద్దత కల్పించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన దేశరాజధాని దిల్లీకి బయలు దేరి వెళ్లారు. బుధవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బీసీల రిజర్వేషన్లపై ప్రధాని మోడీ కలిసి ధర్నా చేయాలని నిర్ణయించడంతో ఘట్‌కేసర్ నుంచి నాయకులు వెళ్లారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ముల్లి జంగయ్యయాదవ్, పసులాది నర్సింగ్‌రావు, వేముల కేశవనాథంగౌడ్, మెరుగు నరేశ్‌గౌడ్ తదితరులు దిల్లీకి వెళ్లారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## బిజెవైఎం నాయకుల ముందస్తు అరెస్టులు

**మేడ్చల్, ఏప్రిల్ 1. ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఖండిస్తూ ఆక్కడ మహా ధర్నాకు బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడంతో మేడ్చల్‌లో బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మేడ్చల్ మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షుడు కానుగంటి వంశీ విజయ్, జిల్లా కమిటీ సభ్యుడు అవినాష్ చారీలతో పాటు నాయకులు శ్రీను, సంతోష్, విశ్వజిత్, వరుణ్‌రెడ్డి, మణిలనువారి ఇంటి వద్ద మంగళవారం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను విధ్వంసం చేస్తే ఊరుకునేది లేదని అన్నాడు. ఆ భూములను పరిరక్షించడానికి పోరాటం చేస్తామని ఆరోపించాడు.




## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం



సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 1. ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పథకం చారిత్మాకమైనదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం హరివర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడూతూ పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమంటే అంటే పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతున్నదని అన్నారు.ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ చైర్మన్‌దీపిక నర్సింహరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రమేస్, మాజీ కౌన్సిలర్లు దేవ, కొడే మహేష్, స్వామి యాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకలు నర్సింహరెడ్డి, సత్యనారాయణ, నరేందర్, లింగం,
రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంకల్పానికి ప్రజల ఆశీర్వాదం



**కొత్తూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్‌గౌడ్, మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్‌తో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకం లక్షలాది పేద కుటుంబాలకు ఆశాజ్యోతి కలిగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించాలనే సంకల్పం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా పేదలు ఆకలితో బాదపడే పరిస్థితి ఉండదని, ఇది రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబాలకు ఊరట లభించిందని ప్రజలు ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో సరిత, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తహసీల్దార్ తహసీల్దార్ రాంరెడ్డి, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, బాబర్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ జగన్, ఇందూరి శ్రీనివాస్, ఎమ్మె సత్తయ్య, చిల్కమర్రి నరసింహా, దయ్యాల మల్లేష్, జగన్‌గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు వన్నాడ శివశంకర్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్,వడ్డే శేఖర్, నరసింహాగౌడ్, పాశం కృష్ణ, బోకుల రాజు, చింత సాయి తేజేశ్వర్, పార్టీ నాయకులు ఉన్నారు.

## అందరి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్



**షాబాద్, ఏప్రిల్01, ప్రభాతవార్త:** నిరుపేదల ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డిలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండల పరిధిలోని ఐతాబాద్, అంతారం పోత్ గల్, గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి లబ్ధిదారులకు 6 కేజీల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించిందని తెలిపారు. గడిచిన 15 నెలలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. . లక్ష్మారావుగూడలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరి మల్లేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిమ్మన్నల శ్రీరామ్ రెడ్డి అందజేశారు. సర్దార్ నగర్ గ్రామం లో చేవెళ్ల నియోజకవర్గం ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పల్లాటి అశ్విని లబ్ధిదారులకు సన్నబియాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరామ్ రెడ్డి నర్సింలు గౌడ్ సంజీవరెడ్డి మాజీ ఎంపిటిసి పొన్నం వెంకటరెడ్డి మాజీ సర్పంచులు ఎండి కాజమీయా పటేల్, బుచ్చయ్య ప్రభాకర్ రెడ్డి జోగు వెంకటయ్య ప్రభాకర్ రెడ్డి నాయకులు అత్తిలి శ్రీనివాస్ చంద్రారెడ్డి ఆకుల కృష్ణ యాదయ్య బంటు కిష్టయ్య, బురాన్ అమ్మద్, జానీ, వెంకటరెడ్డి కృష్ణ రవి గౌస్ పాషా కృష్ణ శేఖర్ ప్రవీణ్ కావలి శ్రీరాములు శ్రీనివాస్ నర్సింలు, సత్తిరెడ్డి నర్సింలు అంజిరెడ్డి, వాజిద్ మున్వర్ సత్తయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పామేన నర్సింలు భార్గవ్ రామ్ వీరంపల్లి యాదయ్య అంతారం మాజీ సర్పంచ్ బుచ్చన్న ప్రభాకర్ రెడ్డి జోగు వెంకటయ్య బొబ్బని చెన్నారెడ్డి రాల్లగూడ మహేందర్ రెడ్డి జంగారెడ్డి అనంత్ రెడ్డి బంటు కిష్టయ్య, సర్దార్ నగర్ గ్రామ అధ్యక్షుడు కళాల్ లక్ష్మణ్ గౌడ్, గ్రామ మహిళా అధ్యక్షురాలు మర్పల్లి అరుణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణుక జాదవ్ ,ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో సన్నబియ్యం పంపిణీ షురూ

## భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్ ఎప్రిల్ 1 (ప్రభాతవార్త)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రేషన్ షాపుల ద్వారా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని సామాన్య మధ్యతరగతి ప్రజలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యంపంపిణీ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన తర్వాతా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది పండగ పర్వదినంగా జిల్లాలోని అన్ని పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు గతకొన్ని సంవత్స రాలుగా రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. దొడ్డు బియ్యం పంపిణీ వల్ల అనేక మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే కారణంగా గత కొన్ని సంవత్సరాలు సన్న బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న డిమాండ్ కారణంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో పేద ప్రజలకు కూడా సన్న బియ్యంఅందు బాటులోకి తెస్తామని ప్రకటించిన సంగతి అందరి కి తెల్సిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంత్సరం గడుస్తున్న సమయంలో గత కొన్ని మాసాలుగాఉగాది పర్వ దినానికి ఈకా ర్యక్రమాని వాయిదా వేస్తు వస్తున్న తరణంలో ఈ సారి అందరు అనుకున్నటే ఉగాది పండగకు సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మాని ఘనంగా ప్రారంభించారు.రంగారెడ్డి జిల్లాల ోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీల ఎమ్మె ల్యేలు ప్రజా ప్రతినిధులు మంగళ ంయ వారం ఉదయం ఉంచే పట్టణ గ్రామాల్లోని ఆయా వార్డుల్లోని రేషన్ షాపుల వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమంలోపాలోరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజరంజక కార్యక్రమాల గురించి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచల వారిగా అమలు చేస్తు ముందు కుసాగు తుందని కాంగ్రెస్‌పార్టీనాయకులు

**.మహేశ్వరంలో**

**మహేశ్వరంఎప్రిల్1ప్రభాతవార్తమహేశ్వరం** మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పింపిణీ కార్యక్రమంల ఊరురా ఘనంగా నిర్వహించారు, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. మండల పరిధిలోని సిరిగిరిపురం, తుమ్మలూరు, మన్‌సాన్‌పల్లి, గట్టుపల్లి, దుబ్బచర్ల, అమీర్‌పేట,కోళ్ళపడకల్, తదితర గ్రామాల్లో బియ్యం పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాజీశాసన సభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అదేశాల మెరకు మండల పరిధిలోనే కాకుండా మున్సిపాల్టీలు, కార్పోరేషన్ల పరిధిలోని వార్డులు కాలనీల్లో బియ్యం పంపిణీ కార్యక్రమంరంగరంగా వైభవంగా నిర్వ హించారు. మహేశ్వరంలో జరిగిన బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్థానిక గ్రామపట్టణశాఖ అధ్యక్షుడు బంగరిగల్ల లాజర్. దేవస్థాన కమిటి చైర్మన్ అల్లె కుమార్, మార్కెట్ కమిటి డైరక్టర్లు అల్లె బిక్షపతి, ఎంఎ జావీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయక ంలు కర్రోళ్ల రాములు, గద్దగూటి జంగయ్య ,కటికల పరమేశ్వర్,ఐ నర్శింహ్మాగౌడ్, హరిక్రిష్ణ, విజయ్,ఎ స్‌ప్రభాకర్, ఎపూరి నర్శింహ్మా, శ్రీకాంత్,జంగయ్య, పాల్గొన్నారు.





# రేషన్ దుకాణానికి తాళం వేసిన కాంగ్రెస్ నేతలు

## తాళం వేడడం సమంజసం కాదు....బిజెపి నాయకుల ఖండన



1ఎండిసి03ః మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో తాళం వేసిన రేషన్ దుకాణం

**మేడ్చల్, ఏప్రిల్ 1. ప్రభాతవార్త :** రేషన్ దుకాణంలో ప్రభుత్వం అందజేసిన సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ నేతలు అడ్డుకుని దుకాణానికి తాళం వేయడం సమంజసం బిజెపి పార్టీ నాయకులు ఖండిస్తూ అడ్డుకున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని గ్రామ వాట్సాప్ గ్రూపులో సమాచారం అందించారు. సమయానికి బిజెపి నేతలు గ్రామ మాజీ సర్పంచ్ పోచయ్య ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ భూపాల్ ముదిరాజ్, రమేష్, ప్రవీణ్, మల్లారెడ్డిలతో పాటు పాటు మరికొంతమంది అక్కడకు వెళ్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడకు చేరుకున్న కాంగ్రెస్ నాయకులు తాము లేనిదే బియ్యం పంపిణీని ఎలా ప్రారంభిస్తారని ఆగ్రహంతో అడ్డు చెప్పి బియ్యం పంపిణీని ఆపివేసి ఏకంగా రేషన్ దుకాణానికే తాళం వేశారు. ఈ విషయంపై స్పందించిన బీజేపి నాయకులు పంపిణీని ఎలా నిలిపివేస్తారని ప్రశ్నించారు.

అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అందజేస్తున్నదని పార్టీ నేతలు గొప్పలు చెప్పుకోవడం సమంజసం కాదని మాజీ సర్పంచ్ పోచయ్య తదితరులు ఖండించారు. ఉదయం ప్రజలు క్యూలో నిలబడి ఉండటంతో నాయకులు సమయానికి రాకపోవడంతో ప్రజల కోరిక మేరకు అక్కడున్న కొద్ది మంది నాయకులతో పంపిణీని ప్రారంభించామని తెలిపారు.

సుమారు 20 మందికి పైగా సన్న బియ్యాన్ని తీసుకున్న అనంతరం కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకుని మేము రాకముందే ఎలా ప్రారంభిస్తారని రేషన్ డీలర్‌పై ఆగ్రహవ వ్యక్తం చేసి దుకాణాన్ని మూసివేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తున్నదని గొప్పలు చెప్పకోవడమే కాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులు స్పందించి ప్రజలకు సక్రమంగా అందించే విదంగా చూడటమే కాకుండ అడ్డు తగిలిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఉదయం 11. 30 గంటల అనంతరం తిరిగి రేషన్ దుకాణాన్ని తెరిచి సన్న బియ్యాన్ని డీలర్ పంపిణీ చేశాడు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్

**శామీర్‌పేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ జరగటం చారిత్రాత్మకమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, ప్రజలకు అండగ ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో ఆయన పాల్గొని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తరువాత బాబగూడ, బొమ్మరాసిపేట్, పొన్నాల్, అలియాబాద్ ,లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాలను ఆయన సందర్శించి ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యంను లబ్దిదారులకు అందజేశారు. అదే విధంగ మజీద్‌పూర్, మురహరిపల్లి, యాదారం, తుర్కపల్లి గ్రామాల్లోనూ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు శామీర్‌పేట మండలంలోని అన్ని రేషన్‌షాపులలో ఏప్రిల్ 1న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లాంఛనంగ ప్రారంభమైంది. ఈ సందర్భంగ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ బిపిఎల్ కింద ఉన్న రేషన్‌కార్డుదారులకు (లబ్దిదారులకు)రాష్ట్రప్రభుత్వం సన్నబియ్యంను అందజేస్తుందన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సన్నబియ్యంను అందిస్తామన్న లక్ష్యంతో అమలు చేసిందని ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలను దశలవారీగాను అమలు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులకు సన్నబియ్యంను కూడ సరిగ్గా పంపిణీ చేయలేకపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగ ప్రజలు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో పొందుతున్నారని ఇదీ అందరు హర్షించదగ్గ విషయమని నక్క ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేశ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, అలియాబాద్ మాజీ సర్పంచు కంతం కృష్ణారెడ్డి,మండల నాయకులు నర్సింగ్‌రావు, అర్జున్‌గౌడ్, పాండు,బాబు,సతీష్, దశరథ, వి.నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్‌లు తుంకి బిక్షపతి,వై.విమలమ్మనాగేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు ఎస్.అశోక్‌రెడ్డి, డి.సాయిబాబు, తిరుమల మ్మకృష్ణ, మాజీసర్పంచులుబి.కిషోర్‌యాదవ్, బి.సుకన్య సత్య నారాయణ గౌడ్, వై.మల్లేశ్, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్య యాదవ్, చెరువుకట్ట చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, నాయకులు అంజనేయులు, బిక్షపతి, నాయకులు రాంరెడ్డి, మల్లేశ్, రమేశ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఎమెంబర్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్ ొండ్డిల ఆధ్వర్యంలో ఎంసిపల్లి మండలంలో, తూంకుంట మున్సి పాల్టీలోనూ రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది.ఆయాగ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండలం పొన్నాల్ రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్,పాల్గొన్న నాయకులు

## శామీర్‌పేటలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్‌లు




బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్‌లు చేసిన పోలీసుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**


శామీర్‌పేట ఉమ్మడి మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌లు చేశారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. నగరంలోని హెచ్‌సియు భూములను బిజెపి ఎమ్మెల్యేలు పర్యవేక్షణ చేస్తున్న సందర్భంగ బిజెపి నాయకులు పాల్గొనకుండ వెళ్లకుండ ముందస్తుగానే శామీర్‌పేట పోలీసులు బిజెపి నాయకులను అరెస్ట్‌లు చేశారు. బిజెపి జిల్లా నాయకులు,మాజీ వైస్‌ఎంపిపి వంగరి హృదయ్‌కుమార్, మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, ఎంసిపల్లి మండల ప్రధాన కార్యదర్శి టి.నరేందర్‌గౌడ్, శామీర్‌పేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, నాయకులు శరత్‌కుమార్, వెంకటేశ్‌నాయక్, అరుణ్‌పాల్, శ్రీకాంత్, పలువురు నాయకులు అరెస్ట్ కావటం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్‌లు చేయించటం దారుణమని, ఎక్కడ పాల్గొనకుండానే ముందస్తుగా పోలీసులు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్ట్‌లు చేయటం శోచనీయమని,అన్యాయమని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు, మాజీ వైస్‌ఎంపిపి వంగరి హృదయ్‌కుమార్ అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగ ఖండిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### ..రోడ్డులో కిందపడ్డ సెల్‌ఫోను తీసుకుంటు ఉండగ ఢీకొట్టిన కారు

**శామీర్‌పేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



తుర్కపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో తుర్కపల్లి సమీపంలో రాజీవ్ రహదారిన ఈ సంఘటన సోమవారంరాత్రి 10.30గంటల సమయంలో జరిగింది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం సిద్దిపేట్ జిల్లా ములుగు మండలం మామిడ్యాలకు గ్రామానికి చెందిన పొట్ట ప్రవీణ్ (23) హైదరా బాద్‌లో తన విధులు ముగించుకుని రాత్రి బైక్‌పై ఇంటికి వస్తుండగ తుర్కపల్లి సమీపంలోని మహేశ్‌ఫైర్ వర్క్స్ గోదాం వద్దకు చేరుకోగానే తన వద్ద గల ఫోన్ రన్నింగ్‌లో రోడ్డు మీద పడిపోవటంతో బైక్‌ను పక్కకు ఆపి కింద పడిపోయిన ఫోన్‌ను తీసుకునే సమయంలో తుర్కపలిన వైపున నుంచి వస్తున్న ఒక ఎర్టిక వాహనం కారు అతివేగంగా వస్తూ రోడ్డు మీద ఉన్న ప్రవీణ్‌ను ఢీకొనటం జరిగిందని, దీంతో తలకు తీవ్రగాయం అయి ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ మార్చ్యురికి పోలీసులు తరలించారు. జీనోమ్‌వ్యాలీ పోలీస్ సిఐ వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

